క్లుప్తంగా

జాతీయ స్థాయి అథ్లెటిక్స్‌కు అనూష ఎంపిక


మేడి అనూష

ఆత్మకూర్‌-ఎస్‌ : జాతీయ స్థాయి సబ్‌ జూనియర్‌ అథ్లెటిక్స్‌లో 600 మీటర్ల పరుగుపందెంలో మండల కేంద్రానికి చెందిన మేడి అనూష ఎంపికయ్యారు. మండల కేంద్రానికి చెందిన మేడి నాగయ్య కుమార్తె అనూష హైదరాబాద్‌ స్పోర్ట్స్‌ స్కూల్‌లో 9వ తరగతి చదువుతోంది. జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొన్న అనూష ఇటీవల జాతీయ స్థాయికి ఎంపికైంది. ఈనెల 10,11 తేదీల్లో బిహార్‌ రాష్ట్రం పాట్నాలో జరగనున్న జాతీయ స్థాయి సబ్‌ జూనియర్‌ అండర్‌ 14 బాలికల విభాగంలో 600మీటర్ల పరుగుపందెంలో పాల్గొననుంది. అనూషను పలువురు అభినందనలు తెలిపారు.

శ్రీరామ కల్యాణ మండప నిర్మాణానికి శంకుస్థాపన


భూమిపూజలో పాల్గొన్న గ్రామస్తులు

చివ్వెంల(సూర్యాపేట) : మండల పరిధిలోని వట్టిఖమ్మంపహాడ్‌ గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో గ్రామానికి చెందిన దాతలు ఆకునూరి పాండురంగారావు, ఆకునూరి సీతారామారావు సహకారంతో నిర్మించనున్న శ్రీరామ కల్యాణ మండప నిర్మాణానికి శుక్రవారం గ్రామస్తులు శంకుస్థాపన, భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రౌతు నర్సింహారావు, మాజీ ఎంపీటీసీ పబ్బు సైదులు, పాలవరపు హరిప్రసాద్‌, పాలవరపు పూర్ణచందర్‌, జగదీశ్వర్‌రావు, రౌతు భుజంగరావు, రవీందర్‌రావు, పోల్కంపల్లి పూర్ణచందర్‌రావు, వెంకన్న, రాజేశ్వర్‌రావు, భిక్షం, సుధాకర్‌, మునీర్‌ ఖాన్‌, మదనాచారి, దస్తగిరి పాల్గొన్నారు.

నసీరుద్దీన్‌బాబా దర్గా వద్ద భక్తుల రద్దీ


దర్గా వద్ద భక్తుల సందడి

అర్వపల్లి : మత సామరస్యానికి ప్రతీకగా నిలిచిన అర్వపల్లి శివారులోని హజ్రత్‌ఖాజా నసీరుద్దీన్‌బాబా దర్గా వద్ద భక్తుల రద్దీ నెలకొంది. శుక్రవారం పవిత్ర దినం కావడంతో వివిధ ప్రాంతాల నుంచి వేలాది మంది హిందువులు, ముస్లింలు తరలివచ్చి బాబాను దర్శించుకున్నారు. ఉమ్మడి జిల్లా వక్ఫ్‌బోర్డు మాజీ డైరెక్టర్‌, త్రిపురారం మండల పరిషత్‌ కోఆప్షన్‌ సభ్యుడు ఎస్‌కె.హుస్సేన్‌తో పాటు పలువురు ముస్లింలు బాబాను దర్శించుకొని ప్రార్థనలు చేసి మొక్కులు తీర్చుకున్నారు.

వరిలో సస్యరక్షణ చర్యలపై రైతులకు శిక్షణ


క్యాలెండర్‌ ఆవిష్కరిస్తున్న ఎంపీపీ స్నేహలత, అధికారులు, రైతులు

తిరుమలగిరి (తుంగతుర్తి) : మండలంలోని తొండ, మామిడాల గ్రామాల్లోని రైతు వేదికల్లో శుక్రవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. వరిలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. అనంతరం రైతుబంధు సమితి క్యాలెండర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ నెమురుగొమ్ముల స్నేహలత, గ్రామసర్పంచ్‌ శాతవాహనరావు, రైతుబంధు మండల కోఆర్డినేటర్‌ మూల అశోక్‌రెడ్డి, రైతుబంధు జిల్లా సభ్యురాలు పత్తెపురం సరిత, గోపాల్‌రెడ్డి, ఉపేందర్‌, సోంమల్లు, నర్సయ్య, నరోత్తమ్‌రెడ్డి, కరుణాకర్‌, ఏఈఓ వెంకట్‌రెడ్డి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మొక్కలను సంరక్షించాలి


మొక్కలకు నీరు పోస్తున్న అధికారి శ్రీధర్‌

మద్దిరాల : మొక్కలను సంరక్షించే బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని మండల ప్రత్యేక అధికారి శ్రీధర్‌ అన్నారు. మండల పరిధిలోని రెడ్డిగూడెం శివార్‌లో గల జాతీయ రహదారికి ఇరువైపులా నాటిన హరితహారం మొక్కలను శుక్రవారం గ్రీనరీ డే సందర్భంగా పరిశీలించి నీరు పోశారు. ఆయన వెంట గ్రామసర్పంచ్‌ బర్పటి ఉపేందర్‌, ఎంపీటీసీ నాగెల్లి శ్రీలత శ్రవణ్‌కుమార్‌, ఎంపీఓ రాజేష్‌, వెంకటయ్య, జన్నయ్య, ప్రతాప్‌, వెంకన్న, పంచాయతీ కార్యదర్శి నాతి రమేష్‌, తదితరులు పాల్గొన్నారు.

కొత్త పంచాయతీలు.. పాత సమస్యలు

- రేషన్‌ సరుకులకు, పింఛన్లకు పాత పంచాయతీల వద్దకే పరుగులు
- అద్దెభవనాల్లో కొనసాగుతున్న నూతన పంచాయతీల పాలన
- సమస్యలు పరిష్కరించాలని ఆయా గ్రామస్తుల వేడుకోలు

తిరుమలగిరి (తుంగతుర్తి) : పరిపాలన సౌలభ్యం కోసం తెలంగాణ ప్రభుత్వం 500జనాభా దాటిన ప్రతి పల్లెను, తండాలను నాలుగు సంవత్సరాల క్రితం నూతన పంచాయతీలుగా ఏర్పాటు చేసింది. దీంతో నూతన గ్రామపంచాయతీగా ఏర్పాటైన తండాలు, గ్రామాలు అభివృద్ధి పథంలో ముందుకుసాగుతాయని అందరు అనుకున్నారు, కాని అందుకు విరుద్ధంగా గ్రామాల్లో పాలన సాగుతుంది. కొత్త పంచాయతీల్లో ఎక్కడ వేసిన సమస్యలు అక్కడే అన్నట్లుగా ఉన్నాయి. నూతన పంచాయతీల్లోని ప్రజలు రేషన్‌ బియ్యం, పింఛన్లు, ఉపాధి కూలీల వేతనాలు తీసుకోవడానికి పాత పంచాయతీలకు పరుగులు తీయాల్సిన పరిస్థితి దాపురించింది. అదే విధంగా పక్కా భవనాలు లేక పాలన అగమ్యగోచరంగా మారింది. మండలంలో 16గ్రామపంచాయతీలు ఉండగా కొత్తగా 9పంచాయతీలు ఏర్పాటు చేశారు. ఈ కొత్త పంచాయతీలు ఏర్పడి నాలుగు సంవత్సరాలు కావొస్తున్నా పరిస్థితిలో మార్పులు రాలేదు.

పంచాయతీల్లో నెలకొన్న సమస్యలు..

నూతన పంచాయతీల్లో కొత్త రేషన్‌ దుకాణాలు ఏర్పాటు చేయలేదు. దీంతో లబ్ధిదారులు దూరంగా ఉన్న పాతపంచాయతీకి వెళ్లి బియ్యం తెచ్చుకుంటున్నారు. పలు గ్రామాల్లో వాహన సౌకర్యం లేక ప్రతి నెలా తీవ్ర ఇబ్బందులు పడాల్సివస్తుందని, రేషన్‌ దుకాణాల్లో ఇంటర్నెట్‌ సమస్య తలెత్తినప్పుడల్లా చీటికీ, మాటికి కొత్త పంచాయతీ, పాతపంచాయతీలకు తిరగాల్సిన దుస్థితి ఏర్పడిందని లబ్ధిదారులు వాపోతున్నారు. పింఛన్ల పంపిణీ సమయంలో సైతం ఇదే పరిస్థితి. కొత్త పంచాయతీల్లో పని చేసి పాత పంచాయతీలకు వెళ్లి ఉపాధి కూలీల వేతనాలు తెచ్చుకుంటున్నారు. 2, 3గ్రామాలకు కలిపి ఆరోగ్య ఉపకేంద్రం ఉండాల్సి ఉండగా కొత్తగా ఏర్పాటు చేయలేదు. నూతన పంచాయతీలకు పక్కా భవనాలు లేక అద్దె భవనాల్లో, ఇరుకు గదుల్లో, కమ్యూనిటీ భవనాల్లో పాలక వర్గం సమావేశాలు నిర్వహిస్తున్నారు. మండలంలోని 9నూతన పంచాయతీల్లో సిద్దిసముద్రం, చింతలకుంట తండా, మర్రికుంట తండా, మొండిచింత తండా, రాఘవపురం గ్రామాలకు నూతన పంచాయతీ భవనాల నిర్మాణానికి ఇటీవల నిధులు మంజూరయ్యాయి. కోఖ్యానాయక్‌ తండా, పన్నారెడ్డికుంట తండా, రాజానాయక్‌ తండా, కోట్యానాయక్‌ తండాలకు నిధులు మంజూరు కాకపోవడంతో అద్దె భవనాల్లోనే సాగుతున్నాయి.


కమ్యూనిటీ హాల్లో కొనసాగుతున్న కోఖ్యానాయక్‌ తండా పంచాయతీ కార్యాలయం

ఇబ్బందులు పడుతున్నాము



ప్రతి నెలా పింఛన్ల కోసం, ఉపాధి హామీ డబ్బుల కోసం 3కి.మీ. దూరంలో ఉన్న పాత పంచాయతీకి వెళ్లి పోస్టాఫీస్‌లో డబ్బులు తీసుకొని వస్తున్నాము. మాకు సౌకర్యంగా ఉండే విధంగా ఇక్కడే పోస్టాఫీస్‌ ఏర్పాటు చేయాలి.

– గుగులోతు సాంజ్రు, ఎదులాబాద్‌ తండా

గ్రామపంచాయతీకి పక్కా భవనం నిర్మించాలి



నూతన పంచాయతీ ఏర్పడి నాలుగు సంవత్సరాలు అయింది. ఇప్పటి వరకు గ్రామపంచాయతీకి సొంత భవనం లేదు. కమ్యూనిటీ హాల్‌లోనే పంచాయతీ నిర్వహిస్తున్నారు. అధికారులు స్పందించి నూతన భవనాన్ని మంజూరు చేయాలి.

– గుగులోతు జజ్జు, ఖోక్యానాయక్‌ తండా

పెద్దగట్టుకు తగ్గని భక్తుల రాక

- పూజలు నిర్వహించిన ఎమ్మెల్సీ, మాజీ స్పీకర్‌ మధుసూదనాచారి

చివ్వెంల(సూర్యాపేట): తెలంగాణలో రెండో అతిపెద్ద శ్రీ లింగమంతుల స్వామి (పెద్దగట్టు) జాతర ఈనెల 5నుంచి 9వరకు జరిగింది. జాతర ముగిసినప్పటికీ భక్తుల రద్దీ కొనసాగుతూనే ఉంది. పెద్దగట్టుకు శుక్రవారం అధిక సంఖ్యలో భక్తులు వచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దుకాణాల వద్ద భక్తులు సందడి నెలకొంది. దురాజ్‌పల్లి శ్రీ లింగమంతుల స్వామి ఆలయంలో ఎమ్మెల్సీ, మాజీ స్పీకర్‌ మధుసూదనాచారి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆయనను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో పూజారులు మున్న కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.


ఆలయంలో పూజలు చేస్తున్న మాజీ స్పీకర్‌ మధుసూదనాచారి తదితరులు


జాతరకు తరలి వచ్చిన భక్తజనం


దర్శనానికి వెళ్తున్న భక్తులు

బ్రిడ్జిపై పిల్లర్లను ఏర్పాటు చేయాలి

నూతనకల్‌ : మండల పరిధిలోని గుండ్లసింగారం శివారులోని పాలేరు వాగుపై ఉన్న బ్రిడ్జికి రక్షణ పిల్లర్లను ఏర్పాటు చేయాలని కాంగ్రెస్‌ మండల నాయకులు ఇమ్మారెడ్డి రాజబహుదూర్‌రెడ్డి అధికారులను కోరారు. శుక్రవారం బ్రిడ్జిపై కూలిన పిల్లర్ల స్థానంలో ప్రమాద సూచికకు జెండాలను ఏర్పాటు చేసి మాట్లాడారు. ఇప్పటికైనా ఆర్‌అండ్‌బీ అధికారులు స్పందించి రక్షణ పిల్లర్లను ఏర్పాటు చేయడంతో పాటు రేడియం స్టిక్కర్లను అంటించాలని కోరారు.

రాష్ట్ర ప్రజలను నమ్మించే ప్రయత్నం చేస్తున్న కేసీఆర్‌

ఆత్మకూర్‌ (ఎస్‌) : అవినీతి సొమ్ముతో ఆర్థికంగా ఎదిగిన సీఎం కేసీఆర్‌ రాష్ట్ర ప్రజలంతా అభివృద్ధి చెందుతున్నారని నమ్మించే ప్రయత్నం చేస్తున్నారని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని మిడతనపల్లి గ్రామంలో ప్రజా గోస– బీజేపీ భరోసా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్నర్‌ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. తెలంగాణలో ఏదైనా అభివృద్ధి జరిగిందంటే రైతులు, నిరుద్యోగులు, భూ నిర్వాసితుల ఆత్మహత్యల్లోనే అన్నారు. మహిళలపై అరాచకాలు, హత్యల్లో మొదటి స్థానంలో నిలిచిందన్నారు. మిడతనపల్లిలో కేంద్ర ప్రభుత్వం వైకుంఠధామం నిర్మాణానికి రూ.7.82 లక్షలు, డంపింగ్‌యార్డ్‌కు రూ.2లక్షల 16వేలు, పల్లెప్రకృతి వనానికి రూ.5లక్షల 97వేలు మంజూరు చేసిందన్నారు. 2016 నుంచి సీసీరోడ్లు డ్రెయినేజీలకు ఉపాధి హామీ పథకం కింద పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేసిందన్నారు. అంతకుముందు మండల పరిధిలోని నెమ్మికల్‌ దండు మైసమ్మ ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు పందిరి రాంరెడ్డి, జిల్లా కార్యదర్శి సంధ్యాల సైదులు, మండల ప్రధాన కార్యదర్శి పాటి కరుణాకర్‌రెడ్డి, ప్రజాగోస – బీజేపీ భరోసా నియోజకవర్గ కోఆర్డినేటర్లు సలిగంటి వీరేంద్ర, మల్సూర్‌ గౌడు, చలమల నరసింహ, క్రాంతిరెడ్డి, నాయకులు కృష్ణారెడ్డి, గంగయ్య, మాధవరెడ్డి, సారయ్య తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సంకినేని వెంకటేశ్వరరావు

పేదల సంక్షేమాన్ని విస్మరిస్తున్న ప్రభుత్వాలు

- టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పటేల్‌ రమేష్‌రెడ్డి

సూర్యాపేట : పేద ప్రజల సంక్షేమాన్ని విస్మరిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తగిన బుద్ధి చెప్పాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పటేల్‌ రమేష్‌రెడ్డి అన్నారు. హాథ్‌ సే హాథ్‌ జోడో అభియాన్‌ యాత్రలో భాగంగా శుక్రవారం మండలంలోని టేకుమట్లలో శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో పూజలు నిర్వహించి డాక్టర్‌ బీఆర్‌ అంబేద్కర్‌ విగ్రహానికి పూలమాలవేసి రమేష్‌రెడ్డి పాదయాత్ర రాయినిగూడెం గ్రామం మీదుగా కేటీ అన్నారం గ్రామానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా పటేల్‌ రమేష్‌రెడ్డి మాట్లాడుతూ.. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని పట్టించుకోకుండా కార్పొరేట్‌ వ్యవస్థకు కొమ్ము కాస్తూ వస్తుందని విమర్శించారు. రాష్ట్రంలో సీఎం కేసీఆర్‌ మాయలగారడి చేస్తూ పూటకో మాట చెబుతూ ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ లక్షల కోట్లు వెనకేసుకుంటున్నారని ఆరోపించారు. కాంగ్రెస్‌ ప్రభుత్వం గతంలో చేసిన మాదిరిగా ఒకే విడతలో లక్ష రుణమాఫీ చేయాలని డిమాండ్‌ చేశారు. పెద్దగట్టు జాతరకు ఇటీవల మంజూరు చేసిన నిధులు పక్కదారి పట్టాయని ఆ నిధులు బీఆర్‌ఎస్‌ నాయకులకే చేరాయని, దేవాలయం వద్ద అభివృద్ధి పనులు నామమాత్రంగా చేశారని ఆరోపించారు. పాదయాత్రలో మాజీ జెడ్పీటీసీ పటేల్‌ లావణ్య, కాంగ్రెస్‌ జిల్లా నాయకులు, సూర్యాపేట పీఏసీఎస్‌ డైరెక్టర్‌ గట్టు శ్రీనివాస్‌, మాజీ వైస్‌ ఎంపీపీ గట్టు జ్యోతి, మాజీ డీసీసీబీ డైరెక్టర్‌ ముదిరెడ్డి రమణారెడ్డి, కౌన్సిలర్‌ ఎడ్ల గంగాభవానీ వీరమల్లుయాదవ్‌, నాయకులు ధరావత్‌ వెంకన్ననాయక్‌, చింత అలివేలు, వేణు, షఫీఉల్లా, ప్రవీణ్‌, స్వామి నాయుడు, ఫరూక్‌, వెంకన్న, రమేష్‌నాయుడు, మహేష్‌రెడ్డి, సిద్ధు, యాదగిరిరెడ్డి పాల్గొన్నారు.


పాదయాత్ర చేస్తున్న పటేల్‌ రమేష్‌రెడ్డి, నాయకులు

సమన్వయంతో అభివృద్ధికి కృషిచేయాలి


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ మణి

నాగారం : ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి మండలాభివృద్ధికి కృషిచేయాలని ఎంపీపీ కూరం మణివెంకన్న అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని, విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం ప్రవేశపెట్టిన పథకాలు ప్రతిఒక్కరికి చేరేలా అధికారులు కృషి చేయాలన్నారు. అనంతరం ఆయా గ్రామాల సర్పంచ్‌లు మండలంలో రైతు వేదికలు నిరుపయోగంగా ఉన్నాయని, మిషన్‌ భగీరథ నీరు రావడం లేదని సభ దృష్టికి తీసుకరాగా వాటిని పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఎక్సైజ్‌, ఆర్‌అండ్‌బీ అధికారులు సమావేశానికి రాకపోవడంతో వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయాశాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం ఎంపీడీఓ కార్యాలయంలో మండలానికి చెందిన 75మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబాకర్‌ చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో తుంగతుర్తి, జాజిరెడ్డిగూడెం మండలాల పీఏసీఎస్‌ చైర్మన్లు గుడిపాటి సైదులు, కుంట్ల సురేందర్‌రెడ్డి, మార్కెట్‌ కమిటీ వైస్‌ చైర్మన్‌ యారాల రాంరెడ్డి, తహసీల్దార్‌ హరిశ్చంద్ర ప్రసాద్‌, ఎంపీడీఓ గాలి శోభారాణి, ఎంపీఓ ధార శ్రీనివాస్‌, ఎంఈఓ బాలునాయక్‌, ఎస్సారెస్పీ డీఈఈ పిచ్చయ్య, ఏఓ గణేష్‌, పశువైద్య డాక్టర్‌ బత్తుల రవి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

చట్టబద్ధత కల్పించడంలో కేంద్రం నిర్లక్ష్యం

ఆత్మకూర్‌-ఎస్‌ : ఎస్సీ రిజర్వేషన్‌ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఎమ్మార్పీఎస్‌ మండల కన్వీనర్‌ మేడి కృష్ణ అన్నారు. ఎస్సీ వర్గీకరణ సాధనకోసం ఎమ్మార్పీఎస్‌, మహాజన సోషలిస్టు పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 13న నిర్వహించే హైదరాబాద్‌ –విజయవాడ హైవే దిగ్బంధం వాల్‌పోస్టర్లను శుక్రవారం మండల పరిధిలోని కోటపహాడ్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ సాధన కోసం మాదిగలంతా ఏకం కావాలని, ఈనెల 13న చేపట్టే హైవే దిగ్బంధనంలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంఎస్పీ రాష్ట్ర నాయకుడు కసుకుంట్ల వెంకన్న మాదిగ, ఎమ్మార్పీఎస్‌ జిల్లా నాయకులు ముల్కలపల్లి రవిమాదిగ, మల్లేష్‌, సతీష్‌, నవీన్‌, నాగరాజు, వెంకటరాములు, అలివేలు, రాములు, సైదులు తదితరులు ఉన్నారు.


వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న మురళి

దురాజ్‌పల్లి (సూర్యాపేట) : అఖిలభారత శాంతి సంఘీభావ సంఘం రాష్ట్ర మూడో మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు తొగటి మురళి పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సంఘం కార్యాలయంలో నిర్వహించిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ మహాసభలు నేడు (శనివారం) హైదరాబాద్‌లో జరగనున్నట్లు తెలిపారు. సమావేశంలో బొమ్మగాని నాగభూషణం, జిల్లా గౌరవ అధ్యక్షుడు బొమ్మగాని శ్రీనివాస్‌, జిల్లా సహాయ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, నిమ్మల ప్రభాకర్‌, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

పేదల ఇంటి నిర్మాణానికి రూ.5లక్షలు ఇవ్వాలి

పెన్‌పహాడ్‌ : పేదల ఇంటి నిర్మాణానికి రూ.5లక్షలు ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపెల్లి సైదులు డిమాండ్‌ చేశారు. శుక్రవారం మండల పరిధిలోని మాచారం గ్రామంలో సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. 9సంవత్సరాలుగా జిల్లా వ్యాప్తంగా వేలాది మంది పేద ప్రజలు ఇళ్ల స్థలాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, అయినా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అనేక గ్రామాల్లో డబుల్‌ బెడ్‌రూం ఇళ్లను నిర్మించి నేటికి లబ్ధిదారులను గుర్తించి మంజూరు చేయలేదన్నారు. కార్యక్రమంలో రణపంగ కృష్ణ, సిరికొండ శ్రీను, జిల్లా కమిటీ సభ్యులు గుంజా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

చివ్వెంల(సూర్యాపేట) : పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈనెల 28న ఇందిరాపార్క్‌లో నిర్వహించే బహిరంగను సభను విజయవంతం చేయాలని గ్రామపంచాయతీ వర్కర్స్‌ అండ్‌ ఫెడరేషన్‌ జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో సభకు సంబంధించిన వాల్‌ పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. కార్మికులు అధిక సంఖ్యలో వచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో రాంబాబు, వెంకయ్య, పుల్లమ్మ, గుర్వమ్మ పాల్గొన్నారు.

సభను జయప్రదం చేయాలి

అర్వపల్లి : నాగారం మండలం డి.కొత్తపల్లి స్టేజీ వద్ద శనివారం నిర్వహించే యానాల చంద్రారెడ్డి 40వ వర్ధంతి సభను జయప్రదం చేయాలని సీపీఐ (ఎంఎల్‌) న్యూడెమోక్రసీ నాయకుడు సంపెట కాశయ్య శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు.

అర్వపల్లి క్షేత్రంలో పీఠాధిపతి చైతన్యంస్వామి పూజలు


ఆలయంలో స్వామితో అర్చకులు, ప్రజాప్రతినిధులు

అర్వపల్లి : మండల కేంద్రంలోని శ్రీయోగానందలక్ష్మీనర్సింహస్వామి దేవాలయాన్ని శుక్రవారం విశ్వసృష్టి క్షేత్రం పీఠాధిపతి పంచదండి చైతన్యంస్వామి సందర్శించారు. ఈ సందర్భంగా క్షేత్రంలో స్వామికి అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆయన క్షేత్రంలో ప్రత్యేక పూజలు చేశారు. దేవాలయ విశిష్టతను స్వామికి ఆలయ అర్చకులు వివరించారు. కాగా స్వామిని జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్‌, చైర్మన్‌ చిల్లంచర్ల విద్యాసాగర్‌, సర్పంచ్‌ బైరబోయిన సునీతరామలింగయ్య, ఎంపీటీసీ కనుకు పద్మశ్రీనివాస్‌, కాపా వెంకటేశ్వర్‌రావు, ఉపసర్పంచ్‌ పులిచర్ల ప్రభాకర్‌, కదారి నరేష్‌, దేవస్థాన డైరెక్టర్లు కోటమర్తి మల్లయ్య, పులిచర్ల ప్రభు తదితరులు సన్మానించారు. కార్యక్రమంలో మామిడాల రాజలింగం, దావుల లింగయ్య, చెన్నా రమేష్‌, సాంబయ్య, ముత్యంరాజు పాల్గొన్నారు.

ఆలయంలో ప్రజాప్రతినిధుల పూజలు..

బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం ఆలయాన్ని తిరుమలగిరి మున్సిపల్‌ వైస్‌చైర్మన్‌ సంకెపల్లి రఘునందన్‌రెడ్డి, తిరుమలగిరి జెడ్పీటీసీ దూపటి అంజలీరవీందర్‌, బీఆర్‌ఎస్‌ జిల్లా నాయకుడు మొరిశెట్టి ఉపేందర్‌, పీఏసీఎస్‌ చైర్మన్‌ కుంట్ల సురేందర్‌రెడ్డి, గానుగుబండ సర్పంచ్‌ నల్లు రామచంద్రారెడ్డి, కొప్పుల సోమిరెడ్డి, యాకూబ్‌నాయక్‌ తదితరులు సందర్శించి పూజలు చేశారు.

ప్రతిఒక్కరూ భక్తిభావాన్ని పెంపొందించుకోవాలి

పెన్‌పహాడ్‌: ప్రతిఒక్కరూ భక్తిభావాన్ని పెంపొందించుకోవాలని డీసీఎంఎస్‌ చైర్మన్‌ వట్టె జానయ్యయాదవ్‌ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని చీదెళ్ల గ్రామంలోని శ్రీ లక్ష్మీతిరుపతమ్మ గోపయ్య స్వాముల జాతర సందర్భంగా దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జాతర సందర్భంగా నిర్వహించిన రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలను వీక్షించారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్‌ మోదుగు నర్సిరెడ్డి, ఎంపీటీసీ జూలకంటి వెంకట్‌రెడ్డి, గుర్రం అమృతారెడ్డి, ఆవుల అంజయ్య, కీర్తి వెంకట్రామ్‌గౌడ్‌, చింత రాంబాబు, సొంటి శ్రీను, రాములు, వెంకన్న, రమేష్‌, సందీప్‌, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.


చీదెళ్లలో పూజలు చేస్తున్న డీసీఎంఎస్‌ చైర్మన్‌ వట్టె జానయ్య యాదవ్‌

పలు పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం


తుంగతుర్తి : స్వపరిపాలన దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు


మద్దిరాల : పోలుమల్ల పాఠశాలలో ఉపాధ్యాయులతో విద్యార్థులు

తుంగతుర్తి : మండల పరిధిలోని వెంపటి ప్రాథమిక పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రజాప్రతినిధులు, అధికారుల పాత్రలను పోషించి పలువురిని ఆకట్టుకున్నారు. పాఠశాలలో నిర్వహించిన ఆటల పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతి ప్రదానం చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం వెంకట్రామనరసమ్మ, శ్రీనివాస్‌, ఎల్లమ్మ, జ్యోతి, రవీందర్‌, ఆంజనేయులు, రమాదేవి, విద్యార్థులు పాల్గొన్నారు.

మద్దిరాల : మండల పరిధిలోని పోలుమల్ల ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రజాప్రతినిధుల, అధికారుల, ఉపాధ్యాయుల వేషధారణలో ఆకట్టుకున్నారు. అనంతరం ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు హెచ్‌ఎం వెంటయ్య బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

16నుంచి మహాశివరాత్రి ఉత్సవాలు

భానుపురి (సూర్యాపేట) : పట్టణంలోని శ్రీ సంతోషిమాత దేవాలయంలో ఈనెల 16 గురువారం నుంచి 19వతేదీ ఆదివారం వరకు మహాశివరాత్రి ఉత్సవాలు నిర్వహించనున్నట్లు శ్రీ సంతోషిమాత దేవాలయ ప్రధాన కార్యదర్శి బ్రాహ్మడపల్లి మురళీధర్‌ తెలిపారు. శుక్రవారం దేవాలయ గ్రంథాలయంలో మహాశివరాత్రి వేడుకలకు సంబంధించిన కరపత్రాలను కమిటీ సభ్యులతో కలిసి ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శ్రీ సత్య సాంబస్వామి వారికి ఈనెల 16న ఉదయం 9.05గంటలకు కలశ స్థాపనతో ఉత్సవాలు ప్రారంభమై 18న శనివారం మహాశివరాత్రి సందర్భంగా తెల్లవారుజామున 4 గంటలకు మహాన్యాస రుద్రాభిషేకం, 6గంటల నుంచి 12గంటల 30నిమిషాల వరకు భక్తులే స్వ యంగా అభిషేకం, అర్ధరాత్రి 1గంటకు శివపార్వతుల కల్యాణ మహోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలి పారు. కార్యక్రమంలో దేవాలయ కోశాధికారి పాలవరపు రామ్మూర్తి, అన్నదాన నిర్వాహకులు కొత్తా మల్లికార్జున్‌, దేవరశెట్టి సోమయ్య, దేవిదత్తు, కమి టీ సభ్యులు పబ్బా ప్రకాష్‌, సోమా శ్రీశైలం, నామి రెడ్డి పాపిరెడ్డి, బ్రహ్మయ్య, నూకా రవిశంకర్‌, మహ ంకాళి ఉపేందర్‌, శ్రీదేవి, లీల, శ్రీకాంత్‌, ఆలయ మేనేజర్‌ పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

వేరుశనగకు భలే గిరాకీ


వేరుశనగను కొనుగోలు చేస్తున్న ప్రజలు

తిరుమలగిరి (తుంగతుర్తి) : తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్‌కు గత కొద్ది రోజులుగా వస్తున్న వేరుశనగకు భలే గిరాకీ ఏర్పడింది. శుక్రవారం మార్కెట్‌కు 237బస్తాల వేరుశనగ రాగా కాయ నాణ్యతగా ఉండటంతో వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు రైతుల వద్ద నుంచి కేజీకి రూ.85 నుంచి రూ.90వరకు కొనుగోలు చేశారు. దీంతో రైతులు మార్కెట్‌లో వ్యాపారులకు అమ్మకుండా రిటైల్‌గానే ఎక్కువగా అమ్ముతున్నారు.

వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

భానుపురి (సూర్యాపేట) : పట్టణంలోని 45వ వార్డు విద్యానగర్‌లో ఈనెల 12న లయన్స్‌ క్లబ్‌– జూనియర్‌ ఛాంబర్‌ సూర్యాపేట, పద్మశాలి యువజన సంఘం సంయుక్త ఆధ్వర్యంలో అపోలో డయాగ్నస్టిక్‌ సెంటర్‌ వారు ఉచిత షుగర్‌, కొలెస్ట్రాల పరీక్షలు నిర్వహించనున్నట్లు ఆ వార్డు కౌన్సిలర్‌ గండూరి పావని కృపాకర్‌ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉచిత వైద్యశిబిరాన్ని వార్డు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

గుర్వయ్య ఆశయ సాధనకు కృషిచేయాలి

పెన్‌పహాడ్‌ : సీపీఎం సీనియర్‌ నాయకుడు ధనియాకుల గుర్వయ్య ఆశయ సాధనకు కృషిచేయాలని ఆ పార్టీ మండల కార్యదర్శి రణపంగ కృష్ణ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నేడు మండల కేంద్రంలో నిర్వహించే గురువయ్య వర్ధంతి సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో పార్టీ మండల కమిటీ సభ్యుడు గుంజా వెంకటేశ్వర్లు, అంజిబాబు, కొండమీది రాములు, గోపిరెడ్డి, అడివయ్య, రమేష్‌ పాల్గొన్నారు.

సీసీ లింకురోడ్ల నిర్మాణాల పరిశీలన

నూతనకల్‌ : మండల పరిధిలోని సూర్యాపేట–దంతాలపల్లి ప్రధాన రహదారిపై నిర్మిస్తున్న సీసీ రోడ్డుకు అనుసంధానంగా ఉన్న లింకురోడ్లకు స్లోపులు నిర్మించాలని ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి గంటా నాగయ్య కోరారు. శుక్రవారం సీసీరోడ్ల నిర్మాణ పనులను సీపీఐ(ఎంఎల్‌) న్యూడెమోక్రసీ ప్రతినిధి బృందం పరిశీలించారు. అధికారులు స్పందించి సీసీతో స్లోపులు చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో శంకర్‌, సైదులు, వీరమల్లు, భరత్‌, మధు పాల్గొన్నారు.

నీటి సమస్య లేకుండా చూడాలి

తిరుమలగిరి (తుంగతుర్తి) : గ్రామంలో వేసవి దృష్ట్యా ప్రజలకు తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని సర్పంచ్‌ ధరావత్‌ మహేష్‌ కోరారు. శుక్రవారం మండలంలోని రాఘవాపురం గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో గ్రామకార్యదర్శి సరళ, వార్డుసభ్యులు తదితరులు పాల్గొన్నారు.